క్లుప్తంగా

విద్యుత్ అధికారుల పొలంబాట



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

జూలపల్లి: పొలాలకు విద్యుత్ సరఫరా చేసే విషయంలో లోపాలుంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విజయ్‌గోపాల్ సింగ్ రైతులకు సూచించారు. మండలంలోని అబ్బాపూర్‌లో ట్రాన్స్‌కో అధికారులు గురువారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు పోయినా, సమస్యలు తలెత్తినా విద్యుత్ సిబ్బంది సమాచారం ఇవ్వాలన్నారు. ఏఈ పి.హరీశ్, సబ్ ఇంజనీర్ జునేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, లైన్‌మెన్ సంపత్, రైతులు పెంట లచ్చయ్య, గడ్డం మల్లారెడ్డి, కల్లెం దామోదర్‌రెడ్డి, గుమ్మడి రాజన్న, మల్లయ్య ఉన్నారు.

మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



మంథని: మండలంలోని గుమునూరు గ్రామ పంచాయతీకి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.12.50లక్షలు మంజూరు చేసినందుకు గురువారం గ్రామస్తులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని వారు కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, నాయకులు బండెల ప్రభాకర్, పత్తి స్వామి, బర్ల మొగిలి, ఓదెలు, శంకర్ ఉన్నారు.

శంభాజీ జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవాలి



నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు

గోదావరిఖనిటౌన్: బీజేపీ రామగుండం నియోజకవర్గ అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో స్థానిక ఊర్వశి థియేటర్‌లో గురువారం ఛావా చిత్రం ఉచిత ప్రదర్శన నిర్వహించారు. ముందుగా బీజేపీ నాయకులు స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి ఊర్వశి థియేటర్ వరకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ అతని కుమారుడు శంభాజీ జీవిత చరిత్రను ప్రతీఒక్కరు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. పార్టీ నాయకులు పిడుగు కృష్ణ, తోట కుమారస్వామి, కోడూరి రమేశ్, తడగొండ నర్సయ్య, సిలువేరు అంజి, భాస్కర్, రాజ్‌కుమార్, శ్యామ్, పంగ రవి, వీరేశం, ప్రవీణ్, బాలు, పద్మ, అపర్ణ పాల్గొన్నారు.


నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



పొలంబాటలో విద్యుత్ అధికారులు

సుల్తానాబాద్‌రూరల్: రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని కనుకుల ఏఈ దామోదర్‌రావు అన్నారు. సీఎండీ ఆదేశాల మేరకు గురువారం కనుకుల సబ్‌స్టేషన్ పరిధిలోని సుద్దాలలో గురువారం విద్యుత్ అధికారులు పొలంబాట పట్టారు. ఏఈ మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎర్త్ తదితర సమస్యలను రైతుల పొలాల వద్దకు వెళ్లి చూసినట్లు పేర్కొన్నారు. ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ అధికారులు పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేశం తదితరులు ఉన్నారు.

పాఠశాలలో వార్షికోత్సవం



కమాన్‌పూర్: మండలంలో రొంపికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల వార్షిక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో విజయ్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం వేగోళం సత్యనారాయణగౌడ్, నవత, సంతోష్‌కుమార్, వనిత పాల్గొన్నారు.

డీ-83బీ కాలువ తూము మూసివేత

- తెరిచిన రైతులు.. అడ్డుకున్న అధికారులు
- పోలీసుల జోక్యంతో వెనుతిరిగిన అన్నదాతలు



తూము వద్ద నుంచి రైతులను పంపిస్తున్న పోలీసులు

ధర్మారం: మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామ శివారులోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డీ-83బీ కాలువ తూము నుంచి నీరు సరఫరా కాకుండా అధికారులు తూమును మూసివేశారు. సాగునీరు తమకు రావడం లేదని దాదాపు 20మంది రైతులు తూము వద్దకు వెళ్లగా మూసి ఉంది. వెంటనే రైతులు తూము ఎత్తి నీటిని వదిలారు. సమాచారం అందుకున్న ఎస్సారెస్పీ అధికారులు పోలీసులకు సమాచారం అందించి సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడే ఉన్న రైతులు తమ పంటపొలాలు ఎండిపోతున్నాయని ఎందుకు తూమును మూసివేశారని అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ తూము ద్వారా నీరు కుంటల్లోకి వెళ్తుందని, ప్రస్తుత పరిస్థితుల్లో కుంటలకు నీరు సరఫరా చేయడం లేదని అధికారులు రైతులకు వివరించారు. ఈ తూము ద్వారా ఎర్రగుంటపల్లి, ధర్మారం గ్రామాలకు చెందిన దాదాపు 40ఎకరాలు వరిసాగు చేశామని రైతులు చెప్పినా ఎస్సారెస్పీ అధికారులు ససేమిరా అన్నారు. అక్కడికి చేరుకున్న బీఆర్‌ఎస్ నాయకుడు ఆవుల శ్రీనివాస్ నీటి పారకంపై వివరించినా ఇవ్వటం కుదరదని తూమును మూసివేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రైతులతో మాట్లాడారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించుకోవాలని, తూము తెరిస్తే కేసు పెట్టాల్సి వస్తుందన్నారు. నీరు విడుదల చేయకపోతే పొట్టదశలో ఉన్న తమ పంటపొలాలు ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందారు. రేపటిలోగా నీరు విడుదల చేయకపోతే రాస్తారోకో చేస్తామని అన్నదాతుల పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీఈటీలు

ధర్మారం: మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్ తెలిపారు. పాఠశాలలో చదువుతున్న ఓరం సాజ్ఞశ్రీ, ఉష కరీంనగర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి 16 వరకు వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, పీఈటీలు బైకని కొమురయ్య, మేకల సంజీవరావు అభినందించారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. సీఎల్పీ సమావేశానికి వచ్చిన సందర్భంగా సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ స్థితిగతులు, నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి వివరించానని, సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే సంస్కారం లేదు



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

గోదావరిఖని: కాంగ్రెస్ నాయకుల డీఎన్‌ఏలోనే సంస్కారం లేదని బీఆర్‌ఎస్ నాయకుడు కౌశిక్ హరి అన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి గురువారం ఆయన క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం శోచనీయమన్నారు. తప్పుడు మాటలు మాట్లాడిన సీఎం ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాదాసు రామ్మూర్తి, వడ్డేపల్లి శంకర్, మద్దికుంట శంకర్, పున్నం శశికుమార్, నూనె కొమురయ్య, చెల్పూరి సతీశ్, బొగ్గుల సాయి, నిమ్మరాజు రవి, చల్ల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అనవసర ఆరోపణలు చేయొద్దు



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: బీఆర్‌ఎస్ కౌశిక్ హరి అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేశ్, తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన రాజ్‌ఠాకూర్ 16నెలల కాలంలోనే నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టారన్నారు. సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయిస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణి సొమ్మును ఇతర ప్రాంతాలకు తరలించుకపోయినా పట్టించుకోని నాయకులు నేడు మాట్లాడడం ఏంటని ఎద్దేవా చేశారు. నాయకులు కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, ముస్తఫా, పెద్దెల్లి ప్రకాశ్, కొప్పుల శంకర్, కళ్యాణి సింహాచలం, గట్ల రమేశ్, అల్లి శంకర్, అనుమ రాయమల్లు, దాసరి ఉమ, దూళికట్ట సతీశ్ తదితరులు పాల్గొన్నారు.


పిల్లలను బాధ్యతగా పెంచాలి



మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్

యైటింక్లయిన్‌కాలనీ: తల్లిదండ్రులు వారి పిల్లలను బాధ్యతగా పెంచాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ అన్నారు. ఆర్జీ-2 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో గురువారం నిర్వహించిన యైటింక్లయిన్‌కాలనీ స్పందన మోడల్ స్కూల్ వార్షికోత్సవానికి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు వారి పిల్లలతో జాగ్రత్తగా ఉంటూ గమనించాలన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కలిగించేలా విద్య బోధించాలన్నారు. పాఠశాలకు చెందిన 1984-85 నుంచి 2023-24 బ్యాచ్‌లకు చెందిన పూర్వ కరస్పాండెంట్లు, నిర్వాహకులు ఓదెలుయాదవ్, రాజమౌళి, సమ్మిరెడ్డి, సంపత్‌రావు, తిరుపతి, శ్రీలత, జగన్, రవీందర్‌రావు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

రాములు వర్ధంతి సభ



నివాళి అర్పిస్తున్న నాయకులు

గోదావరిఖని: ఐఎఫ్‌టీయూ మాజీ నేత రాములు వర్ధంతి గురువారం నిర్వహించారు. స్థానిక తిలక్‌నగర్‌లోని యూనియన్ కార్యాయలంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు కె.విశ్వనాథ్, రామచందర్, ముత్తన్న, ఎల్.సంతోష్, రాయపోషం, బానయ్య, సంపత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూల్‌లో వార్షికోత్సవం



కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఎంఈవో మహేశ్‌కుమార్, హెచ్‌ఎంలు స్వప్న, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• అడవిజంతు మాంసం విక్రేత అరెస్ట్

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో అడవిజంతు మాంసం విక్రయిస్తున్న కేతిరి అంజిని గురువారం రాత్రి అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. గ్రామంలో అంజి తమ ఇంట్లో ఫ్రిజ్‌లో కొండ గొర్రె మాంసం ఉందని మొదట స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు అటవీశాఖ మంథని రేంజర్ రమేశ్, బేగంపేట సెక్షన్ అధికారి నర్సయ్య, కిరణ్ స్థానిక బీట్ ఆఫీసర్లతో కలిసి కేతిరి అంజి ఇంట్లో సోదా చేశారు. అంజి ఇంట్లో ఫ్రిజ్‌లో కొండ గొర్రె రెండు తలకాయలు, మాంసం కనిపించిందని ఫారెస్ట్ రేంజర్ రమేశ్ తెలిపారు. అంజిని మంథని కోర్టులో హాజరుపరిచినట్లు ఫారెస్ట్ రేంజర్ పేర్కొన్నారు. అడవిజంతు మాంసం విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

• ఒకరిపై ఒకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు వైనాల రాజు, ఆదర్శనగర్‌కు చెందిన చెక్క శేషమ్మ ఒకరిపై ఒకరు కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నట్లు కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం ఆదర్శనగర్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండగా రోడ్డు పనులు చేస్తున్న వైనాల రాజును తమ వాడలో సీసీరోడ్డు వేయాలని శేషమ్మ కోరగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. తనపై శేషమ్మ చేయిచేసుకుందని రాజు ఫిర్యాదులో పేర్కొన్నాడు. సీసీరోడ్డు వేయాలని అడిగినందుకు రాజు తనతో దురుసుగా ప్రవర్తించి అవమానించాడని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇరువురి ఫిర్యాదులు తీసుకుని పోలీసులు విచారణ చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• విద్యార్థులకు అభినందన

యైటింక్లయిన్‌కాలనీ: ఇంటర్నేషనల్ మేథమెటిక్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఆర్జీ-2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సెక్టార్-3 సింగరేణి పాఠశాల విద్యార్థులకు ఆర్జీ-2 జీఎం వెంకటయ్య అభినందనలు తెలిపారు. సింగరేణివ్యాప్తంగా ఉన్న సింగరేణి పాఠశాలలకు గత జనవరి 30న యూనిఫైడ్ కౌన్సిల్ నిర్వహించిన ఇంటర్నేషనల్ మేథమేటిక్స్ ఒలింపియాడ్ 2024-25కి గాను 533మంది విద్యార్థులు పాల్గొన్నారు. సెక్టార్-3 పాఠశాల నుంచి 83మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల10న ప్రకటించిన ఫలితాల్లో 8మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం పేర్కొన్నారు. గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థులతో పాటు గణిత ఉపాధ్యాయుడు రమేశ్, సైన్స్ ఉపాధ్యాయుడు నాంచారయ్యను జీఎం, హెచ్‌ఎం సుందర్‌రావు, కరస్పాండెంట్ అనిల్‌కుమార్, ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ శ్రీనివాస్ అభినందించారు.

• ఎల్‌ఆర్‌ఎస్‌ను వినియోగించుకోవాలి

జూలపల్లి: నివాస ప్లాట్ల యజమానులు ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల పంచాయతీ అధికారి అనిల్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంతో పాటు 13 పంచాయతీల్లో 104 మంది ప్లాట్ల యజమానులు దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. వీరు ఈ నెల 31లోపు ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని పేర్కొన్నారు. గడువులోగా చెల్లించే ప్లాట్ల యజమానులకు ప్రభుత్వం కల్పించిన రాయితీని వినియోగించుకోవాలన్నారు.

• చికిత్స పొందుతూ మటన్ వ్యాపారి మృతి

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సైఫోద్దిన్ (31) మటన్, మేకల బిజినెస్‌లో నష్టం రావడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మటన్ షాపు నిర్వహించడంతో పాటు మేకల వ్యాపారం చేస్తుండగా నష్టం వచ్చింది. దీంతో ఈనెల 8న ఇంటి సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు వెంటనే కరీంనగర్‌కు అక్కడి నుండి వరంగల్ ఏంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. భార్య సభ బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఒక కొడుకు(3) ఉన్నాడు.

• జిల్లా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలి

పెద్దపల్లిరూరల్: జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సీపీఎం నాయకులు జ్యోతి, రవీందర్, అశోక్, శ్రావణ్, ప్రశాంత్, నవీన్ డిమాండ్ చేశారు. సీపీఎం నాయకుల బృందం గురువారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో సీటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్, వెంటిలేటర్ సౌకర్యం కల్పించాలన్నారు.

• ఇందిరమ్మ ఇంటికి ముగ్గు

ముత్తారం: మండలంలోని మచ్చుపేటలో గురువారం ఎంపీడీవో సురేశ్ ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోశారు. ఇందిరమ్మ ఇళ్లకు 40మంది లబ్ధిదారులు ఎంపికయ్యారు. ఇప్పటికే గ్రామంలో 30మంది లబ్ధిదారుల ఇళ్లకు అధికారులు ముగ్గు పోశారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని అంగన్‌వాడీ కార్యకర్త కళావతికి సూచించారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



డ్రైనేజీని పరిశీలిస్తున్న అధికారి వేణుగోపాల్

ఎలిగేడు: మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్, ఎలిగేడు, ముప్పిరితోట, లోకపేట గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. జరుగుతున్న పారిశుధ్య పనులు, మంచినీటి నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, పైపులైన్ లీకేజీ పనులు, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. వేసవి కాలంలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో అరిఫ్, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



రామగుండం: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పంచాయతీరాజ్ కార్యాలయం ఎదుట వినియోగంలో లేని పాత ఎంపీడీవో కార్యాలయానికి చెందిన సెప్టిక్ ట్యాంక్‌పైన స్లాబ్ పగిలిపోయి ఓపెన్ చేసి ఉంది. దాని పక్కనే మరికొన్ని సిమెంట్ బిల్లలు పగిలి కూలిపోయే పరిస్థితిలో ఉంది. కాగా రిజిస్ట్రేషన్ పని మీద కార్యాలయానికి వచ్చే ప్రజలు వేప చెట్టు కింద నీడలో సేద తీరే క్రమంలో గుంత గుర్తించకుండా అందులో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చడమో లేదంటే అటువైపు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

ఘనంగా ముందస్తు హోలీ వేడుకలు



హోలీ వేడుకలు జరుపుకుంటున్న కార్మికులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-1 పరిధిలోని జీడీకే-11గనిపై హోలీ వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. రంగులు చల్లుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాలి



నల్లబ్యాడ్జీ పెడుతున్న అంబటి నరేశ్

ఫెర్టిలైజర్‌సిటీ: ఆర్‌ఎఫ్‌సీఎల్ యాజమాన్యం కార్మికుల సంక్షేమం కోస పాటుపడాలని ఆర్‌ఎఫ్‌సీఎల్ మజ్దూర్ యూనియన్ నాయకుడు అంబటి నరేశ్ డిమాండ్ చేశారు. ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాల పెంపుతో పాటు అలవెన్సులు, ఇన్సెంటివ్, లాభాల బోనస్ చెల్లించడంతో పాటు కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వెంగల శ్రీనివాస్, మంద మల్లేశ్, క్రాంతి, అనిల్, చింతల ప్రవీణ్, ఆకుల అనిల్, కరుణాకర్, శ్రీధర్, రాము, సదయ్య, తమ్మనవేన రవీందర్ పాల్గొన్నారు.

రెండో డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి



సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్‌లోని సమస్యలను నగరపాలక సంస్థ అధికారులు వెంటనే పరిష్కరించాలని సీపీఎం నాయకులు ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, గుంటి నాగభూషణం, కె.రాజయ్య, ఎం.సాంబయ్య డిమాండ్ చేశారు. రెండో డివిజన్‌లో సీపీఎం డివిజన్ పర్యటనలో భాగంగా గురువారం ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పలు వీధుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసినప్పటికీ పూర్తిస్థాయిలో గుంతలు పూడ్చలేదని, చర్చికి వెళ్లే దారిలో చౌరస్తా వద్ద డ్రైనేజీ నీరు నిలిచి కాలనీవాసులు దుర్వాసన భరించలేకపోతున్నారని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పని ప్రారంభించి మధ్యలోనే నిలిపివేయడం, వీధుల్లో రోడ్లు చెడిపోయి గుంతలు ఏర్పడ్డాయని, మిషన్ భగీరథ పైప్‌లైన్ ఉన్నప్పటికీ తాగునీరు సరఫరా చేయడం లేదని ఆరోపించారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరారు.

టీబీజీకేఎస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం

గోదావరిఖని: టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. నాయకులు కౌశిక్‌హరి, మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రామ్మూర్తి, నూనె కొమురయ్య, వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీశ్, బొగ్గుల సాయికృష్ణ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికై నట్లు పాఠశాల హెచ్‌ఎం మేరుగు రాజమౌళి తెలిపారు. గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలు పొందడానికి ప్రవేశ పరీక్ష రాయగా 8మంది విద్యార్థులు ఎంపక కాగా ఎంఈవో విజయ్‌కుమార్ వారిని అభినందించారు.

మొల్ల జయంతి అధికారికంగా నిర్వహించాలి

సుల్తానాబాద్: కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను గురువారం పట్టణంలో టీజీఎస్ కుమ్మర సంఘం నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.కె శ్రీనివాస్ మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మొల్లమాంబ జయంతి రాష్ట సర్కార్ ఏటా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశాడు. టీజీఎస్ కుమ్మర సంఘం నాయకులు నల్లబెల్లి ప్రభాకర్, టి.కె రమేశ్, సాయిలు, వెంకటేశ్, లచ్చయ్య, సంపత్ కుమార్, రాజేశం, అజయ్‌కుమార్, సత్యనారాయణ, నాంపల్లి రవీందర్, విజయ్‌కుమార్, విజ్జగిరి సంజీవ్, రాపోలు రాజు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

ధర్మారం: మండలంలోని కొత్తూరులోని అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ సంఘాల నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూరులో గుర్తుతెలియని వ్యక్తులు అంబేడ్కర్ విగ్రహానికి చెప్పుల దండవేసి అవమానించినందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అంబేడ్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, మాజీ సర్పంచు నర్సయ్య, నాయకులు కిరణ్, రాజయ్య, రమేశ్, నర్సయ్య, స్వామి, రాజయ్య, భాస్కర్, మల్లేశం పాల్గొన్నారు.